ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శనివారం 4,జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10


## గాయత్రీ నగర్‌లో రూ. 77 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ కార్పొరేషన్, జులై 3(ప్రజా జ్యోతి ):-** నగరపాలక సంస్థ పరిధిలోని 37వ డివిజన్ గాయత్రీ నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 77 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో పాటు కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక 37వ డివిజన్ కార్పొరేటర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గాయత్రీ నగర్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మరింత మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.?ఈ శంకుస్థాపన కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, బీజేపీ శ్రేణులతో పాటు గాయత్రీ నగర్ స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మెయిన్ రోడ్డు విస్తరణకు మోక్షం ఎప్పుడు..?

- ఆర్భాటంగా ప్రారంభం
- అర్ధాంతరంగా ఆగిన పనులు
- వ్యాపారుల అభ్యంతరాలా..? అధికారుల నిర్లక్ష్యమా..?
- రద్దీ రోడ్డుపై నిత్యం నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు



పెద్దపల్లి ప్రతినిధి, జూలై 3 ప్రజాజ్యోతి: జిల్లా కేంద్రంగా ఎదిగిన పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధికి ప్రతీకగా నిలవాల్సిన మెయిన్ రోడ్డు విస్తరణ పనులు మళ్లీ సందిగ్ధంలో పడిపోయాయి. ఘనంగా ప్రారంభించిన పనులు కొద్ది రోజులకే నిలిచిపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. దశాబ్దకాలంగా చర్చలకే పరిమితమైన ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఫలితంగా జెండా చౌరస్తా నుంచి మసీదు వరకు ఉన్న ప్రధాన రహదారిపై నిత్యం ట్రాఫిక్ కష్టాలు, ప్రమాదాల భయం, వ్యాప ర రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పెద్దపల్లి

## తెగిపడుతున్న విద్యుత్ వైర్లు

-విద్యుత్ శాఖపై గ్రామస్తుల అగ్రహం

- త్వరలోనే శాశ్వత పరిష్కారం చేపడతాం - విద్యుత్ ఏఈ





## గంభీరావుపేటలో అధునాతన రైతు మార్కెట్ నిర్మాణం

- కేసిఆర్ రైతు మార్కెట్ పేరిట నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటిఆర్

గంభీరావుపేట జూలై 3 (ప్రజా జ్యోతి); రైతు మార్కెట్ నిర్మించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ని కలిసిన గంభీరావుపేట పాలకవర్గ సభ్యులు గంభీరావుపేట మండల కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మరో కీలక హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ప్రజలకు, వ్యాపారులకు ఎంతో ఉపయోగపడేలా ఆధునాతన డైలీ కూరగాయల మార్కెట్ షెడ్‌ను నిర్మించి ఇస్తానని ఆయన ప్రకటించారు.శుక్రవారం హైదరాబాద్‌లో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు కేటీఆర్‌నుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో మోడల్ కూరగాయల మార్కెట్ షెడ్ నిర్మించాలని కోరారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేటీఆర్, మార్కెట్‌ను 'కేసీఆర్ కూరగాయల

## కరీంనగర్‌లో ఘనంగా 'ఓపెన్ జిమ్' ప్రారంభం

పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



# మెయిన్ రోడ్డు విస్తరణకు మోక్షం ఎప్పుడు..?

- ఆర్భాటంగా ప్రారంభం
- అర్ధాంతరంగా ఆగిన పనులు
- వ్యాపారుల అభ్యంతరాలా..? అధికారుల నిర్లక్ష్యమా..?
- రద్దీ రోడ్డుపై నిత్యం నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 3 ప్రజాజ్యోతి:** జిల్లా కేంద్రంగా ఎదిగిన పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధికి ప్రతీకగా నిలవాల్సిన మెయిన్ రోడ్డు విస్తరణ పనులు మళ్లీ సందిగ్ధంలో పడిపోయాయి. ఘనంగా ప్రారంభించిన పనులు కొద్ది రోజులకే నిలిచిపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. దశాబ్దకాలంగా చర్చలకే పరిమితమైన ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఫలితంగా జెండా చౌరస్తా నుంచి మసీదు వరకు ఉన్న ప్రధాన రహదారిపై నిత్యం ట్రాఫిక్ కష్టాలు, ప్రమాదాల భయం, వ్యాపార రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పెద్దపల్లి ఒకప్పుడు గ్రామపంచాయతీ మాత్రమే. ప్రస్తుతం జిల్లా కేంద్రం, మున్సిపాలిటీ, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం గా ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, వాణిజ్య సముదాయాలు పెరగడంతో జనసంచారం, వాహనాల రద్దీ గణనీయంగా పెరిగింది. జిల్లా ఆవిర్భావం తర్వాత కమాన్ రోడ్ నుండి జెండా, అయ్యప్ప టెంపుల్ నుండి అమర్ నగర్ మీదుగా మజీద్ వరకు, సుభాష్ విగ్రహం నుండి ఎల్లమ్మ చెరువు వరకు, మసీదు నుండి తెలుగువాడ వరకు రోడ్డు విస్తరణ చేపట్టారు. కానీ పట్టణానికి ప్రధాన ధమనిగా ఉన్న జెండా చౌరస్తా మసీద్ వరకు కలిగిన మెయిన్ రోడ్డు మాత్రం ఇప్పటికీ ఇరుకుగానే ఉండిపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ రోడ్డుపై ఉదయం నుంచి రాత్రి వరకు భారీ వాహనాలు, బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, పాదచారులు ఒకేసారి ప్రయాణించాల్సి వస్తోంది. ఒక వాహనం ఆగినా మొత్తం ట్రాఫిక్ స్తంభించే పరిస్థితి ఉంది. అత్యవసర సేవల వాహనాలు సైతం ఈ రద్దీలో చిక్కుకుపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

**రూ.33 కోట్ల అభివృద్ధి ప్యాకేజీ... కానీ ప్రధాన రోడ్డుకే బ్రేక్**

పట్టణ అభివృద్ధి కోసం వివైడీఎఫ్ నిధుల కింద రూ.33 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో జెండా చౌరస్తా నుంచి మసీదు వరకు సుమారు 300 మీటర్ల మేర 66 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణకు నిధులు కేటాయించారు. అనంతరం వ్యాపారులతో జరిగిన చర్చల నేపథ్యంలో 66 అడుగుల స్థానంలో 60 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరించాలని నిర్ణయించారు.అందులో భాగంగా పోస్టాఫీస్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ భవనాల ఎదుట ఉన్న కొన్ని నిర్మాణాలను తొలగించి పనులు ప్రారంభించారు. దీంతో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రోడ్డు విస్తరణకు మార్గం సుగమమైందని ప్రజలు భావించారు. అయితే అదే ఉత్సాహం కొద్ది రోజులకే చల్లారిపోయింది. అక్కడితో పనులు ఆగిపోవడంతో ప్రజలు నిరాశ చెందుతున్నారు.

**ంవ్యాపారుల సహకారం లేక నిలిచిపోయిన పనులా..?**

రోడ్డు విస్తరణకు సంబంధించి కొందరు వ్యాపారులు తమ భవనాల ముందు భాగాలను తొలగించేందుకు సిద్ధంగా లేకపోవడమే ప్రధాన అడ్డంకిగా మారిందని మున్సిపల్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ అంశంపై మరింత చొరవ చూపాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.గత పదేళ్లుగా ప్రతి పాలకవర్గం మెయిన్ రోడ్డు విస్తరణపై హామీలు ఇస్తూనే ఉంది. కానీ కార్యరూపం దాల్చడంలో మాత్రం విఫలమవుతోంది. "రోడ్డు విస్తరణ" అనే అంశం ఎన్నికల సమయంలోనే చర్చకు వస్తోందే తప్ప, ఆ తర్వాత మళ్లీ మరుగున పడిపోతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**మున్సిపల్ చైర్మన్ మల్లయ్య చొరవ ... మధ్యలోనే నిలిచిన ప్రయాణం**

మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య బాధ్యతలు చేపట్టిన తర్వాత రోడ్డు విస్తరణకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వ్యాపారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి 60 అడుగుల రోడ్డుకు అంగీకారం కూడా తీసుకొచ్చారు. దీంతో సమస్య పరిష్కారమైందని భావించినప్పటికీ, అనంతరం కొందరు వ్యాపారులు వెనక్కి తగ్గడంతో పనులు మళ్లీ నిలిచిపోయాయి.ఈ వివాదం ప్రస్తుతం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఆయన స్వయంగా జోక్యం చేసుకుని అన్ని వర్గాలతో చర్చలు జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజల ప్రశ్నలకు సమాధానం ఎవరు..?**

రోడ్డు విస్తరణపై ఎన్నో సమావేశాలు జరిగాయి... తీర్మానాలు చేశారు... యంత్రాలు వచ్చాయి... కొన్ని నిర్మాణాలు తొలగించారు... కానీ చివరికి పనులు మాత్రం ఎందుకు నిలిచిపోయాయి? అసలు అడ్డంకి ఏమిటి? ప్రజా ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యమా? జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి విస్తరణ కూడా చేయలేని పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.ప్రజల అవసరాలు, పట్టణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అన్ని వర్గాలు ఒక అడుగు వెనక్కి వేసి రోడ్డు విస్తరణకు సహకరించాలని పట్టణవాసులు కోరుతున్నారు. లేదంటే భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**"క్లియరెన్స్ ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం" -- మున్సిపల్ ఏఈ సతీష్ కుమార్**

రోడ్డు విస్తరణకు అవసరమైన నిర్మాణాల తొలగింపు పూర్తయి క్లియరెన్స్ లభించిన వెంటనే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని మున్సిపల్ ఏఈ సతీష్ కుమార్ తెలిపారు. పనులు ఎందుకు నిలిచిపోయాయన్న ప్రశ్నకు స్పందిస్తూ, నిర్మాణాల క్లియరెన్స్ తమ పరిధిలో లేదని, సంబంధిత శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే పనులు వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- దోమల నివారణే డెంగ్యూ, మలేరియాకు ప్రధాన ఆయుధం
- ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 3 ప్రజాజ్యోతి:**వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి తగిన నివారణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ప్రజాజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడిన ఆమె ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.వర్షాలు కురిసే సమయంలో దోమలు వేగంగా వృద్ధి చెందుతాయని, వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ వ్యాధులను నివారించడానికి ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో ఉన్న పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు, డబ్బాలు, కూలర్లు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా తరచూ పరిశీలించాలని చెప్పారు.ప్రతి శుక్రవారం లి'డ్రై డే'లిగా పాటిస్తూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను పూర్తిగా తొలగించాలని, దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించడం ద్వారా సీజనల్ వ్యాధులను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ప్రజలు తప్పనిసరిగా వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, కాచి వడబోసిన లేదా శుద్ధి చేసిన తాగునీటినే వినియోగించాలని సూచించారు. ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బయట లభించే అపరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవడం నివారించాలని చెప్పారు.జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే స్వీయ చికిత్సకు పాల్పడకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రది ంచాలని డాక్టర్ పవిత్ర సూచించా రు. ముందస్తు నిర్ధారణ, సకాలంలో చికిత్స తీసుకుంటే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అదుపు చేయవచ్చని తెలిపారు.గ్ర మాలు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రజలు కూడా ఆరోగ్య శాఖకు సహకరించి పరిశుభ్రతను జీవనశైలిలో భాగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దీంతో వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సమాజ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని డీఎంహెచ్‌వో డాక్టర్ వై. పవిత్ర పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా కోనేరుపల్లి



**చొప్పదండి, జూలై 3 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యం తో సర్పంచ్ వేణుగోపాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పలు కార్యక్రమాలు చేపట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా ప్రకటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి శ్రీ దీపిక హాస్పిటల్ చైర్మన్, చైర్మన్ మెడికల్, హెల్త్ వింగ్ డిసిసి కరీంనగర్ డా ఆర్. వెంకటేశ్వర్లు సౌజన్యంతో జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొండగట్టు దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డీవో గీత, ఎంపిడిఓ వేణుగోపాల రావు, ఎంపీ ఓరాజగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు కనకట్ల నరేందర్, వంశిక, మమత, కాట్నపల్లి సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం వాణిశ్రీ, ఎస్ బి ఎం కోఆర్డినేటర్ రమేష్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బసంత్‌నగర్ పీహెచ్‌సీలో డీఎంఅండ్‌హెచ్‌వో ఆకస్మిక తనిఖీ



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 3 ప్రజాజ్యోతి:** వర్షాకాలంలో సీజనల్, అంటువ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) డాక్టర్ వై. పవిత్ర సూచించారు. శుక్రవారం బసంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎం. శారలి, సిబ్బందితో సమావేశమైన డీఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ ఆశా, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వేలు నిర్వహించి జ్వర బాధితులను గుర్తించి రక్త పరీక్షలు చేయించాలని, మలేరియా, డెంగ్యూ, చికున్‌గన్యా, ఫైలేరియా, టైఫాయిడ్, హెపటైటిస్ తదితర సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మాతా--శిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయడంతో పాటు ఆసుపత్రిలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని డాక్టర్ పవిత్ర పేర్కొన్నారు. ఈ తనిఖీలో వైద్యాధికారి డాక్టర్ ఎం. శారలి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఖిలావనపర్తిలో వనమహోత్సవం

### - మొక్కలు నాటిన సర్పంచ్ కనకయ్య



**ధర్మారం, జూలై 3 (ప్రజా జ్యోతి):** వనమహోత్సవం సందర్భంగా శుక్రవారం ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మోతె కనకయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రకృతిని కాపాడుకోవడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతె కావ్య-వెంకటస్వామి, వార్డు సభ్యులు తోడేటి సాగర్,ఫీల్డ్ అసిస్టెంట్ కాశిపాక రాజయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నంది మేడారంలో రైతు సదస్సు..

### -రైతుల సంక్షేమమే లక్ష్యమన్న చైర్మన్ బలరాం రెడ్డి



**ధర్మారం,జూలై3(ప్రజా జ్యోతి):** సహకార వారోత్సవాలను పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం "పీఏసీఎస్ చౌపాల్/రైతు సదస్సు" కార్యక్రమాన్ని సంఘం చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే సహకార సంఘం ప్రధాన ధ్యేయమని అన్నారు.సహకార సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాలను సబ్సిడీపై అందజేస్తున్నామని,పంట రుణాలను సకాలంలో మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకార సంఘాల కంప్యూటరీకరణతో పాటు వివిధ సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురాగా,పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు.ఈ కార్యక్రమంలో నంది మేడారం పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు,సొసైటీ సెక్రటరీ, సిబ్బంది,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్నికల ప్రత్యేక సవరణపై అవగాహన సమావేశం..

### - ఫారాల నింపే విధానంపై తహసిల్దార్ శ్రీనివాస్ శిక్షణ



**ధర్మారం,జూలై3(ప్రజా జ్యోతి):**ఎన్నికల ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఎల్‌ఏలు,బీఎల్‌వోలు ,వార్డు సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఓటరు నమోదు, పేరు మార్పు, చిరునామా మార్పు, తొలగింపు,సవరణలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను ఎలాంటి తప్పులు లేకుండా నింపాలని తెలిపారు.అలాగే ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఫారాలను పరిశీలించే విధానం, అవసరమైన ధ్రువపత్రాలు, ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలపై వివరంగా అవగాహన కల్పించారు.సమావేశంలో పాల్గొన్న బీఎల్‌ఏలు, బీఎల్‌వోలు, వార్డు సభ్యులు తమ సందేహాలను తహసీల్దార్ దృష్టికి తీసుకురాగా, ఆయన వాటికి సమగ్రం గా సమాధానాలు ఇచ్చి, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టుదలతో వేములవాడకు మరో 500 ఇండ్లు మంజూరు

### 18వ వార్డులో ఘనంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన చైర్మన్ పుల్కం రాజు

### పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ రాజ్యం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ,జులై,03:ప్రజాజ్యోతి.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సమాజంలోని నిరుపేద, అణగారిన వర్గాల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అక్షరాలా సాకారం చేస్తోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. వేములవాడ పట్టణ పరిధిలోని 18వ వార్డులో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గాను శుక్రవారం స్థానిక కౌన్సిలర్ కొండ రాజశేఖర్‌తో కలిసి భూమిపూజ నిర్వహించారు. రెండవ విడత ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అద్భుతంగా ప్రసంగిస్తూ.. పేదవాడి సొంతింటి కల కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో నిజం కావాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ ముఖ్య సంకల్పమని కొనియాడారు. మన వేములవాడ నియోజకవర్గ అభ్యున్నతికి, పట్టణ సమగ్ర వికాసానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అకుంఠిత దీక్ష, పట్టుదల వల్లే వేములవాడ పట్టణానికి రెండో విడత కింద అదనంగా మరో 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి వేములవాడ నిరుపేద ప్రజల పట్ల ఉన్న అపారమైన ప్రేమ, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే తపనకు ఈ నివాస గృహాల మంజూరే సజీవ సాక్ష్యమని కొనియాడారు. గత పాలకుల వలె కాకుండా, రాజకీయాలకు అతీతంగా, ఎలాంటి సిఫార్సులు, అవినీతికి తావులేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని చైర్మన్ స్పష్టం చేశారు.ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పట్టణంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబం ఒక్కటి కూడా ఉండకూడదనే మహత్తర ఆశయంతో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో మున్సిపల్ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేరుస్తామని భరోసా ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, హౌసింగ్ ఏఈ, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళా సంక్షేమం సాధికారతకు కేంద్రం పెద్దపీట బండి సంజయ్

### -మహిళల స్వావలంభనే సర్కార్ ధ్యేయం డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్,జులై 3 ( ప్రజాజ్యోతి )** మహిళా సంక్షేమం, ఆర్థికాభివృద్ధి సాధికారతకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని మహిళా ప్రాంగణంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కేంద్రంపాటుపడుతోందని, ఉజ్వల పథకంలో భాగంగా 11 కోట్ల గ్యాస్ కనెక్షన్లు మహిళలకు ఇచ్చామని చెప్పారు. త్వరలో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు తీసుకు వస్తామన్నారు. స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా మహిళలకు విడుతల వారీగా ఆటోలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు. గూడ్స్ ఆటోలు మన కరీంనగర్ లో మాత్రమే నడుస్తున్నాయని, వీటికి మరింత డిమాండ్ పెరిగే అవకాశాలున్నాయన్నారు.అన్నిరంగాల్లో మహిళలను ప్రోత్సహించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మంచి చేయాలని చూస్తుందని,అయి తే గత పాలకులు మాత్రం ఇందుకు భిన్నంగా పని చేశారని,గత పాలకులకు మహిళలను ప్రోత్సహించాలన్న సోయి లేకుండా పోయిందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేల మంది విద్యార్థులకు సైకిళ్లు కొని ఇవ్వడమే కాకుండా పదో తరగతి చదివిన విద్యార్థులకు పరీక్ష ఫీజులు కట్టిన విషయాన్ని బండి సంజయ్ కుమార్ గుర్తు చేశారు.మహిళల స్వావలంభనే సర్కార్ ధ్యేయం డాక్టర్ కవ్వంపల్లిఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరిపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించేలా మహిళలను తీర్చిదద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని చెప్పారు.మహిళా సంఘాలకు రూ.10లక్షల రుణంతో పాటు ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామని డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. మహిళల్లో కష్టపడే తత్వం మెండుగా ఉండటం వల్ల ప్రభుత్వ పథకాలతో వారు సత్ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమపథకాలు,కార్యక్రమాలన్నీ మహిళా ప్రాంగణం ద్వారా ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.మహిళలను బలోపేతం చేసేలా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందిస్తున్న సహాయం,చేస్తున్న కృషి ఎంతో గొప్పదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

# సర్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ అప్రమత్తంగా ఉండాలి

## - ప్రజలకు పార్టీశ్రేణులకు కవ్వంపల్లి పిలుపు



**తిమ్మాపూర్, జులై 3 ( ప్రజాజ్యోతి )** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో శుక్రవారం చేపట్టిన సర్ ఓటరు నమోదు కార్యక్రమంలో వారు పాల్గొని సర్ ప్రక్రియను పరిశీలించారు. అంతేకాకుండా పలువురికి ఓటరు నమోదు ఫారాలను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బోగస్ ఓటర్ల పేరిట అర్హులైన పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగింపునకు గురికాకాండా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకూ నిరంతరం జాగరూకతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త వారిని నమోదు కాకుండా చూడటంతోపాటు అర్హులైన వారి పేర్లు తొలగింపునకు గురికాకుండా చూడటం కూడా మనకు అంతే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, లక్ష్మణ్, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్. కొండల్ రావు, మార్క నర్సయ్య, ఎలుక రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చిన హామీ..నిలబెట్టుకున్న కురిక్యాల సర్పంచ్**

గంగాధర జూలై 03: (ప్రజా జ్యోతి): మండలంలోని కురిక్యాల గ్రామంలో శుక్రవారం సర్పంచ్ కడారి రేణుకా - కనకయ్య గ్రామంలో ఇటీవల జన్మించిన ఆడబిడ్డలకు ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం 2016 రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కడారి రేణుకా - కనకయ్య మాట్లాడుతూ.. ఏ ఇంటనైనా ఆడపిల్ల పుడితే నజరానాగా రూ. 2016 లను ఇస్తానని ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పంపిణీ చేశానన్నారు. ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతగా పదవిలో ఉన్నంతకాలం ఈ సాయాన్ని కొనసాగిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలక వర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## - కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

**జమ్మికుంట, జూలై3 ( ప్రజాజ్యోతి ):**ఇల్లందకుంట మండలం బోగంపాడు లో శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి, నాభిశిల (బొడ్రాయి), పోచమ్మ, మధునమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుఖసంతోషాలు, శాంతి, అభివృద్ధితో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని గ్రామస్తులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నిర్మల - రఘుపతి



రెడ్డి , వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెగిపడుతున్న విద్యుత్ వైర్లు

## -విద్యుత్ శాఖపై గ్రామస్తుల ఆగ్రహం

## - త్వరలోనే శాశ్వత పరిష్కారం చేపడతాం - విద్యుత్ ఏఈ



**ధర్మారం,జూలై3(ప్రజా జ్యోతి న్యూస్):**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలోని రామాలయం దేవాలయం ముందు ఉన్న విద్యుత్ స్తంభాలపై ఈదురు గాలుల కారణంగా విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగులుతూ మంటలు చెలరేగి, అనంతరం వైర్లు తెగి పడిన ఘటన గ్రామంలో కలకలం రేపింది. భక్తులతో ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు నెలకొనడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో మూడు సార్లు విద్యుత్ తీగలు తెగిపడినట్లు స్థానికులు తెలిపారు. అప్పట్లో తాత్కాలికంగా జాయింట్ చేసి మరమ్మతులు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ నేరెళ్ల వంశీక నరేష్ తీవ్రంగా స్పందించారు. రామాలయం వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం ఆందోళన కలిగిస్తోందని ఆయన తెలిపారు. విద్యుత్ సమస్యలపై పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినా, తగిన స్థాయిలో స్పందన రాలేదని ఆయన ఆరోపించారు.

"ప్రాణనష్టం జరిగితే గాని అధికారులు స్పందించరా?" అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే కొత్త విద్యుత్ స్తంభాలు, నూతన వైర్లు ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై ఖిలావనపర్తి విద్యుత్ శాఖ ఏఈ స్పందిస్తూ, బుచ్చయ్యపల్లిలో విద్యుత్ తీగలు తెగిన విషయం వాస్తవమేనని తెలిపారు. తక్షణ మరమ్మత్తులు చేపట్టినట్లు చెప్పారు. సమస్యకు సంబంధించి ఎస్టిమేషన్ రూపొందించి పై అధికారులకు పంపినట్లు పేర్కొంటూ, ఆదేశాలు రాగానే శాశ్వత పరిష్కారం చేపడతామని వెల్లడించారు.రామాలయం ప్రాంతంలో భక్తుల రద్దీ దృష్ట్యా, అధికారులు తక్షణమే సమగ్ర చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



# ఆరోగ్యవంతమైన గ్రామం కోసం డ్రై డే కార్యక్రమం



ధర్మారం,జూలై 3(ప్రజా జ్యోతి): వర్షాకాలంలో డెంగ్యూ,మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ధర్మారం మండల దొంగతుర్తి గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కొడారి మంగ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి,నిల్వ నీటి తొలగింపు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ఇళ్ల పరిసరాల్లో,కూలర్లు,నీటి నిల్వ పాత్రలు,పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు.దోమలు వృద్ధి చెందకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య,వార్డు సభ్యులు కొమ్మ శ్రావణి పరమేష్,కార్యదర్శి సమ్మయ్య,ఏఎన్ఎం విజయ, ఆశా వర్కర్లు స్వప్న,సుజాత, విజయ, కారోబార్ ప్రశాంత్, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.ప్రజలు డ్రై డే కార్యక్రమంలో చురుకుగా పాల్గొని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# వధువుకు పుస్తే మట్టెల పంపిణీ



**గంగాధర: జూలై 03: (ప్రజా జ్యోతి):** మండలంలోని రంగారావుపల్లి గ్రామానికి చెందిన పశు పెంపకందారుడు పాడి రైతు సందవేణి బాలయ్య -పద్మ కూతురు వివాహానికి కరీంనగర్ డైయిరీ ద్వారా పుస్తే, మట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుధాకర్,అధ్యక్షులు సందవేణి ఐలయ్య, సూపర్ వైజర్ కమలాకర్, సెక్రటరీ రాములు మరియు డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్



**కొనరావుపేట, జూలై.3(ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండలం పల్లిమక్త ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్, పరిశీలించారు. భోజన నాణ్యత పరిశుభ్రత మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా వంట సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న విద్యతో పాటు పాఠశాల అవసరమైన మౌలిక వసతులపై చర్చించి విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రజిత,వార్డు సభ్యులు చిద్రవేణి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మోకానపెల్లి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెకానిక్ డే వేడుకలు

## -గొల్లపల్లి సర్పంచ్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో.....



**ఎల్లారెడ్డిపేట జులై 3( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్ల పెల్లి బొప్పాపూర్ గ్రామాలలో గల మెకానికులను అందర్నీ సమావేశపరిచి మెకానిక్ డే ను నిర్వహించారు. ద్విచక్రవాహనదారులను మెకానికులు వారందరి కలసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉప సర్పంచ్ పొన్నాలమ్మ పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ


## - మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య



**కొనరావుపేట, జూలై.3(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం ఆధ్వర్యంలో 13 మంది లబ్ధిదారులకు 13 లక్షల ఒక వెయ్యి 116 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరలక్ష్మి, సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ మెంబర్ లావణ్య, సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి, జిపిఓ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి సూచిత, మాజీ సర్పంచ్ దేవరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తి లో వడ్లు కొనుగోలులో మోసం

## -కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు




**కోనరావుపేట, జూలై .3(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం కనగర్తిలోని సింగిల్విండో కొనుగోలుకేంద్రంలో ధాన్యం విక్రయాల్లో జరిగిన మోసంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. బాధిత రైతు జిల్లెల్ల తిరుపతిరెడ్డి, కథనం ప్రకారం... .కనగర్తిలోని కొనుగోలు కేంద్రంలో తాను 764 బస్తాల ధాన్యంఅమ్మినట్లు తెలిపారు. 764 బస్తాలకు తరుగు పేరిట రెండుకిలోల 600గ్రాముల చొప్పున ఎక్కువ తూకం వేశారని అన్నారు. తీరా మిల్లుకువెళ్లాక ఇవిగాక 120 కిలోల ధాన్యం తక్కువగా వచ్చిందని డబ్బులుకట్ చేశారన్నారు. 120 కిలోల తరుగుతో పాటు అదనంగా తూకంవేసిన 2 కిలోల 600 గ్రాముల చొప్పున నష్టపోయినట్లు ఫిర్యాదు.చేశారు. వీటితోనే నష్టపోగా తన ధాన్యంలో 3 బస్తాలు లెక్కచెప్పడంలేదన్నారు. ఇది ఒక్క రైతు పరిస్థితే కాదని సింగిల్విండోకొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించిన రైతులందరిదీ ఇదే పరిస్థితి అని అన్నారు. ఈ విషయమై వెంటనే స్పందించిన కలెక్టర్ విచారణజరిపించి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతి గది ప్రారంభం

**ధర్మారం,జూలై3 (ప్రజాజ్యోతి న్యూస్)**:ధర్మారం మండలం ఖానంపల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక (ప్రీ-ప్రైమరీ) తరగతి గదిని ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుతో కలిసి చిన్నారులకు ఓంకారంతో అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఎంఈఓ పోతు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలతతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు.అలాగే పాఠశాలకు స్పోర్ట్స్ యూనిఫాంలు, షూస్, స్కూల్ బ్యాగులు, పార్కు, విద్యా చిత్రాలు అందించిన ఖానంపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై కోమటిరెడ్డి శ్రీపాల్ రెడ్డిని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాల్వ సుగుణ మల్లయ్య, ఉప సర్పంచ్ బెజ్జంకి యమున రాజేందర్, వార్డు సభ్యులు అయిత దేవమ్మ-శ్రీధర్,



సిరిశెట్టి లత-పెద్దులు, సీఆర్పీ శ్రీలత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జులై 3( ప్రజాజ్యోతి )** కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు..ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచి ంచారు .ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమం లో అర్బన్ తహసిల్దార్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బి జె పి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్ బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , ఎంఐఎం పార్టీ ప్రతినిది మజీద్ హుమైన్, సయ్యద్ ఇబ్రహీ ం,టిడిపి పార్టీ ప్రతినిది ఎర్రవెల్లి రవీందర్ , సి పి యం పార్టీ ప్రతినిధి నరేష్ బి ఎస్ పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**- దరఖాస్తుదారులకు ఫోన్, ఎస్ ఎం ఎస్ ద్వారా సమాచారం ఇవ్వాలి**

**- మున్సిపల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ఎల్ ఆర్ ఎస్ పై మున్సిపల్, రెవెన్యూ, నీటి పారుదల శాఖ, ఎంపీఓలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం**






**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -03 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ కింద కల్పించిన రాయితీని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వాటి పురోగతి, రాయితీ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ, మున్సిపల్, మండల పంచాయతీ అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ -2020 కింద దరఖాస్తుదారులకు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజు లో 25 శాతం రాయితీ కల్పించిందని వెల్లడించారు. ఈ నెల 31వ తేదీ వరకు రాయితీ పొందేందుకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఎల్ ఆర్ ఎస్ కింద జిల్లాలో మొత్తం 43,150 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. వీటిలో 5,708 దరఖాస్తుదారులు ఫీజు చెల్లించి.. ప్రక్రియ పూర్తి చేసుకున్నారని తెలిపారు. 3, 316 దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. 6, 051 దరఖాస్తులు అధికారుల పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 28,075 మంది దరఖాస్తులు రాయితీకి అర్హత సాధించి ఉన్నాయని, వాటికి నిర్ణిత ఫీజు చెల్లిస్తే క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేయాలని వివరించారు. దరఖాస్తుల స్క్రూటినీ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్ లు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను తిరస్కరించాలని ఆదేశించారు.

**హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలి**

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాయితీ, దరఖాస్తు విధానం, పూర్తి వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని, అక్కడ ఒక సహాయకుడు కూడా అందుబాటులో ఉండాల ని సూచించారు. ఎల్ ఆర్ ఎస్ కింద దరఖాస్తు చేసుకొని అర్హత ఉన్న వారికి ఎస్ ఎం ఎస్, ఫోన్ ద్వారా సమాచారం చేరవేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశిం చారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, డీటీసీపీఓ అన్సారీ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటిసి చీటీ లక్ష్మణరావు మాతృవియోగం



**ఎల్లారెడ్డిపేట జూలై 3 ప్రజాజ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలంలోని అర్జున నగర్ లో మాజీ జెడ్పీటిసి జిటి లక్ష్మణరావు గారి తల్లి శ్రీమతి చీటీ రత్నమాల శుక్రవారం ఉదయం 4 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన వారికుటుంబ చీటీ లక్ష్మణరావు చీటీ రామారావు పలువురు ఓదార్చారు. టిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య, కొండ రమేష్ గౌడ్ , సుభాష్ ,మోహన్ ,వర్ష కృష్ణారెడ్డి కృష్ణ హరి వివిధ గ్రామాల సర్పంచులు సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు

# ఆస్పత్రిపై దాడి.. నలుగురు రిమాండ్‌కు



**ముస్తాబాద్, జూలై 3 ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌లోని పీపుల్స్ హాస్పిటల్ వైద్యుడు డా. చింతోజు శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆస్పత్రిలో విధ్వంసం సృష్టించి, బెదిరింపులకు పాల్పడిన నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, పది రోజుల క్రితం చాకలి మహేష్ భార్య సంగీత గర్భిణిగా కడుపు నొప్పితో రాత్రి సమయంలో పీపుల్స్ హాస్పిటల్‌కు వచ్చింది. అప్పటికి రేడియాలజిస్ట్ అందుబాటులో లేకపోవడంతో మరుసటి రోజు రావాలని వైద్యుడు సూచించినప్పటికీ, నొప్పి తీవ్రంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స అందించారు. మరుసటి రోజు నిర్వహించిన స్కానింగ్‌లో గర్భంలోని పిండం రెండు నుంచి మూడు రోజుల ముందే మృతి చెందినట్లు రేడియాలజిస్ట్ గుర్తించి, మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆస్పత్రికి వెళ్లాలని సూచించినట్లు తెలిపారు.అయితే జూలై 2న ఉదయం ఆస్పత్రిలో వైద్యుడు రోగులను పరీక్షిస్తున్న సమయంలో చాకలి మహేష్, ముక్క గుణశేఖర్, బద్దిపడిగె నరేష్ అలియాస్ నందు, చాకలి ఎల్లయ్య ఆస్పత్రిలోకి బలవంతంగా ప్రవేశించి, వైద్యుడి చికిత్స వల్లే పిండం మృతి చెందిందని ఆరోపిస్తూ రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వైద్యుడి మొబైల్ ఫోన్ లాక్కునే ప్రయత్నం చేయడంతో పాటు, అడ్డుకునేందుకు వచ్చిన ఆస్పత్రి సిబ్బందిని తోసివేసి, అద్దాలు, బల్లలు తదితర సామగ్రిని ధ్వంసం చేసినట్లు తెలిపారు.ఈ ఫిర్యాదు మేరకు ఎస్సై జ్యోతి కేసు నమోదు చేసిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

## కరీంనగర్‌లో ఘనంగా 'ఓపెన్ జిమ్' ప్రారంభం: పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ కార్పొరేషన్, జులై 3(ప్రజా జ్యోతి ):-**
ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'ఫిట్ ఇండియా' స్ఫూర్తితో కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో మరో సరికొత్త వసతి అందుబాటులోకి వచ్చింది. నగరంలోని 37వ డివిజన్ పద్మశాలి స్ట్రీట్, శ్రీనివాస్ థియేటర్ సమీపంలో సీఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఓపెన్ జిమ్' శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.?కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ ఓపెన్ జిమ్మును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర ప్రజలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి, ఆరోగ్యంగా ఉండటానికి ఈ ఓపెన్ జిమ్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

ప్రజాప్రతినిధుల సమక్షంలో..

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రితో పాటు పలువురు ప్రముఖ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. వారిలో: కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్



యాదగిరి సునీల్ రావు 37వ డివిజన్ కార్పొరేటర్ కె.ఎ.పి.పి. చంద్ర? వివిధ డివిజన్ల బీజేపీ కార్పోరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులతో పాటు స్థానిక డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓపెన్ జిమ్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## గాయత్రీ నగర్‌లో రూ. 77 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ కార్పొరేషన్, జులై 3(ప్రజా జ్యోతి ):-**
నగరపాలక సంస్థ పరిధిలోని 37వ డివిజన్ గాయత్రీ నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 77 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో పాటు కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక 37వ డివిజన్ కార్పొరేటర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గాయత్రీ నగర్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మరింత మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.?ఈ శంకుస్థాపన కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, బీజేపీ శ్రేణులతో పాటు గాయత్రీ నగర్ స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో అధునాతన రైతు మార్కెట్ నిర్మాణం

### - కేసిఆర్ రైతు మార్కెట్ పేరిట నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటిఆర్

**గంభీరావుపేట జూలై 3 (ప్రజా జ్యోతి);** రైతు మార్కెట్ నిర్మించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ని కలిసిన గంభీరావుపేట పాలకవర్గ సభ్యులు గంభీరావుపేట మండల కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మరో కీలక హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ప్రజలకు, వ్యాపారులకు ఎంతో ఉపయోగపడేలా ఆధునాతన డైలీ కూరగాయల మార్కెట్ షెడ్‌ను నిర్మించి ఇస్తానని ఆయన ప్రకటించారు.శుక్రవారం హైదరాబాద్‌లో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు కేటీఆర్‌నుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో మోడల్ కూరగాయల మార్కెట్ షెడ్ నిర్మించాలని కోరారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేటీఆర్, మార్కెట్‌ను 'కేసీఆర్ కూరగాయల మార్కెట్' పేరిట తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని ప్రకటించారు.
అడగగానే స్పందించి మార్కెట్ నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటిఆర్ కి బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్



రెడ్డి, వార్డు సభ్యులు గ్యార దేవరాజు, ఎగదండి స్వామి, రెడ్డి మల్ల రాజనర్సు, పిట్ట శ్రీమతి, అర్జున్, చిలుక ప్రశాంత్, నాయకులు పాపాగారి వెంకటస్వామి గౌడ్, గంధ్యాడపు రాజు, చేరాల నిఖిల్ గౌడ్, ఈరవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ధ్రువపత్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలి



**ఇల్లందకుంట జులై 3(ప్రజాజ్యోతి):**ఇల్లందకుంట మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మనోజ్‌కుమార్‌ను శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. దేవస్థానం జ్ఞాపికతో పాటు ముత్యాల తలంబ్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రామారావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలను జాప్యం లేకుండా జారీ చేయాలని తహసిల్దార్‌ను కోరారు. ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు పారదర్శకంగా, అందుబాటులో ఉండే పరిపాలన అందించాలని ఆకాంక్షించారు.దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, గోలి కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు.


## అల్మాస్పూర్ గుడి లో దొంగతనం కేసు నమోదు...

- ఎస్సై రాహుల్ రెడ్డి



**. ఎల్లారెడ్డిపేట జూలై 3 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామ శివారులో గల ఎల్లమ్మ గుడి మల్లన్న గుడిలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలు తాళాలు పగల కొట్టి పుస్తె మట్టలు మరియు హుండీ డబ్బులను ఎత్తుకెళ్లినారని సునవేని రాజయ్య అల్మాస్పూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్టు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు

## నూతన వధూవరులకు ఆశీస్సులు అందించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి



**వీణవంక జులై 3(ప్రజాజ్యోతి )**కరీంనగర్ జిల్లా రాజశ్రీ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగిన బొమ్మ శరత్ గౌడ్ -- రవళి వివాహ మహోత్సవంలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి (ఫౌండర్ ఁ సీఈఓ -- యూప్ టీవీ ఁ టూరిటో ) పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆయన, శరత్--రవళి దంపతులకు ఆనందమయమైన, ప్రేమానురాగాలతో నిండిన సుదీర్ఘ దాంపత్య జీవితం కలగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన దంపతులతో కలిసి కుటుంబ సభ్యులను పలకరించి శుభాభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మేకల సమ్మిరెడ్డి, దాసారపు అశోక్, చందు, లోకేష్, తాళ్లపెల్లి కుమార్ స్వామి, తొట్ల రాకేష్, పస్తం కుమార్ స్వామి, మదిరే వెంకటేష్, నీల సుదర్శన్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కాల్వ శ్రీరాంపూర్ మండల రైతులకు.రైతు భరోసా జమ

### మండల వ్యవసాయ అధికారి సంధ్య. వెల్లడి



**కాల్వ శ్రీరాంపూర్ జూలై 3 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని రైతులకు. వానాకాలం పెట్టుబడి సాయంగా. రైతు భరోసా నిధులు. రాష్ట్ర ప్రభుత్వం ?రైతుల ఖాతాల్లో వేసినట్లు .మండల వ్యవసాయ అధికారి. సంధ్య ప్రజా జ్యోతి విల ఖరి తో శుక్రవారం రోజున తెలిపారు.15005 రైతులకు 16.9059.953 డబ్బులు తమ ఖాతాల్లో జమ అయినట్లు. ఆమె వివరించారు.

## స్వచ్ఛభారత్ మిషన్ పై గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఎంపీడీవో రామకృష్ణ

(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 3)కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామ



పంచాయతీ ఆవరణలో స్వచ్ఛభారత్ మిషన్ ఫేస్ 2 లో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ , నాలుగు రకాల చెత్త వేరు చేయడం గురించి ఎం పీ డీ వో ఓదెల రామకృష్ణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన జబ్బులు మన దరికి రావని చెత్తను నాలుగు రకాలుగా విభజించి తడి చెత్త పొడి చెత్త సానిటరీ వ్యర్థం ప్రత్యేక జాగ్రత్త వ్యర్థం వంటి విషయాల గురించి చర్చించారు అలాగే ఈ నాలుగు రకాల వ్యర్థాలను ఎవరైతే వేరు చేస్తారో వారికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని అన్నారు. తదనంతరం కొత్తగా అమలైన సిసి రోడ్ల పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్నేని లత రమేష్, ఉప సర్పంచ్ జంగస్వామి, పంచాయతీ కార్యదర్శి సరిత ,వార్డు సభ్యులు తర్ర సునీత, రామగిరి శ్రీధర్, చిట్నేని శైలజ, సంకె స్రవంతి, గజం గంగాధర్, చిట్నేని జగన్, వనతడుపుల పెద్దిరాజు, గ్రామస్థాయి అధికారులు, మహిళా సంఘాలు, స్వచ్ఛ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము చక్రాల ట్రాక్టర్లు రోడ్డెక్కితే కేసులు




కథలాపూర్, జూలై 3(ప్రజాజ్యోతి): రోడ్లపై దమ్ము చక్రాల ట్రాక్టర్ నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రవికిరణ్ హెచ్చరించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో కేజ్‌వీల్ ట్రాక్టర్‌ను రోడ్లపై నడిపితే బీటీ, సీసీ రోడ్లు ధ్వంసమవుతాయని తెలిపారు. టైర్లతో పొలాల వద్దకు వెళ్లి అక్కడే దమ్ము చక్రాలు అమర్చుకోవాలని, లేకపోతే రబ్బరు తొడుగుతో రోడ్లపైకి రావాలని సూచించారు. దమ్ము చక్రాలతో రోడ్లపైకి రావడం వల్ల కోట్లాది రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న రోడ్లు గాడులు పడుతూ మార్జిన్లు దెబ్బతింటూ గోతులు ఏర్పడి ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. మైనర్లను డ్రైవర్లుగా నియమించుకోవద్దని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, నిబంధనలు పాటించని యజమానులపై చర్యలు తప్పవని తెలిపారు. ఎవరైనా రోడ్లపై కేజ్‌వీల్‌తో ట్రాక్టర్లు నడిపిస్తే ఫొటో తీసి పంపించాలని కోరారు.

## 12వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన కడకుంట్ల జగదీశ్వర్



**రాయికల్, జూలై 03 (ప్రజా జ్యోతి)** లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఓ రోగికి శస్త్రచికిత్స నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరమైంది. దీంతో రోగి కుటుంబ సభ్యులు రాయికల్ పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు కడకుంట్ల జగదీశ్వర్‌ను సంప్రదించారు. స్పందించిన జగదీశ్వర్ కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి వెళ్లి రోగికి రక్తదానం చేశారు.ఇది జగదీశ్వర్ చేసిన 12వ రక్తదానం కావడం విశేషం. అవసరమైన సమయంలో రక్తదానం చేస్తూ పలువురు రోగుల ప్రాణాలను కాపాడుతున్న జగదీశ్వర్ సేవా భావాన్ని ప్రజలు ప్రశంసిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందిస్తూ, ఆయన సేవా స్ఫూర్తి యువతకు ఆదర్శమని కొనియాడారు.

# ప్రభుత్వవిప్,సమర్యాదపూర్వకంగాకలిసినప్రెస్క్లబ్,కార్యవర్గం

### -ప్రెస్క్లబ్,నూతనకార్యవర్గానికిప్రభుత్వవిప్ఆదిఅభినందనలు

### - పాత్రికేయుల సంక్షేమానికి సహకారం అందిస్తామని హామీ.



వేములవాడ,జులై,03:ప్రజాజ్యోతి.తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--హెచ్-143) వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ల నేతృత్వంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు గజమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను ఆది శ్రీనివాస్ శాలువాలు కప్పి సన్మానిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయులు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఐక్యంగా పనిచేస్తూ పాత్రికేయుల సంక్షేమం, వృత్తి విలువల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం పట్టణంలోని ప్రెస్ భవనంలో వివిధ జర్నలిస్టు సంఘాల సభ్యులకు అవకాశం కల్పించాలని విప్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కొత్వాల్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సిహెచ్ దేవరాజ్, విష్ణు,క్యాషియర్ పంపరి నాగరాజు, జిల్లా రమేష్, ఫహద్, చౌటపల్లి వెంకటేష్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు,సంటి రాజేందర్ షబ్బీర్, నవీన్, బూర్ల ప్రదీప్, బండి రజిని, బుర్ల సందీప్, లక్ష్మీనారాయణ,వేణు పాల్గొన్నారు

# పర్యావరణ హితమైన జూట్ బ్యాగులను వినియోగించాలి

### - లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్

**రాయికల్, జూలై 03 (ప్రజా జ్యోతి)**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు పర్యావరణ హితమైన జూట్ బ్యాగులను వినియోగించాలని రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద 200 జూట్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాసం ప్రసాద్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగుల వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కాటిపెల్లి రామ్‌రెడ్డి, కటకం కళ్యాణ్,



బొమ్మకంటి నవీన్, ఆడెపు రాంప్రసాద్, గోపాల్, వాసం రాజేందర్, పులి రమేష్, సత్యనారాయణ, అశోక్, పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, యువకులు అనుమండ్ల తేజ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్‌సీ కేంద్రాల్లో రాష్ట్ర పథకాలు అందుబాటులోకి తేవాలి



### -ఎంపీ అరవింద్ కు వినతి.

**జగిత్యాల, జూలై 3 (ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సేవలను కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) డిజిటల్ సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ సీఎస్‌సీ వీఎల్ఈ డిజిటల్ సేవా సొసైటీ ప్రతినిధులు ధర్మపురి అరవింద్ కు వినతిపత్రం సమర్పించారు.జగిత్యాల జిల్లాలో నిర్వహించిన 'దిశ' కార్యక్రమానికి హాజరైన ఎంపీ అరవింద్‌ను శుక్రవారం కలిసి సొసైటీ ప్రతినిధులు తమ సమస్యలు, సూచనలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 13 వేలకుపైగా సీఎస్‌సీ డిజిటల్ సేవా కేంద్రాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలను అందిస్తున్నాయని తెలిపారు.గత 11 ఏళ్లుగా సీఎస్‌సీ కేంద్రాల ద్వారా జాతీయ డిజిటల్ అక్షరాస్యత మిషన్, ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్, ఆయుష్మాన్ భారత్--రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆధార్ నవీకరణ, ఈ--శ్రమ్, ప్రధానమంత్రి విశ్వకర్మ, కిసాన్ మాన్‌ధన్, డిజిపే, పంటల బీమా, పోషణ ట్రాకర్, టెలి లా, పశు వైద్య, ఆరోగ్య సేవలు, జాతీయ పెన్షన్ వ్యవస్థ వంటి అనేక కేంద్ర ప్రభుత్వ సేవలను విజయవంతంగా అందిస్తున్నామని వివరించారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సీఎస్‌సీ డిజిటల్ సేవా కేంద్రాల్లో అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామీణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల దరఖాస్తు ప్రక్రియను సీఎస్‌సీ వ్యవస్థలో అనుసంధానం చేస్తే గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత సులభంగా సేవలు అందుతాయని, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న తరహాలోనే రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రజా సేవలను కూడా సీఎస్‌సీ కేంద్రాల ద్వారా అందించే అవకాశం కల్పించాలని సొసైటీ ప్రతినిధులు ఎంపీ అరవింద్‌ను కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఎస్‌సీ వీఎల్ఈ నిర్వహకులు గణేష్, రఘుపతి రెడ్డి, మనోహర్, సురేష్, స్వామి, మల్లేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.